
# జనవాహిణి



ప్రచురణ :తెలంగాణ, సంపుటి-08 సంచిక :97 గురువారం, 31 , జనవరి, 2024 పేజీలు : 8 వెల : 2/-


## గ్రూప్-1పై దారెటు!

టీఎస్‌పీఎస్సీ పరిశీలనలో రెండు ప్రతిపాదనలు

మొదటిది- పరీక్ష రద్దు, అనుబంధ నోటిఫికేషన్

పోస్టుల సంఖ్య పెంచి.. మళ్లీ పరీక్ష నిర్వహణ!

రెండోది- గత పరీక్షతోనే పోస్టుల భర్తీకి యోచన

మొదటి ప్రతిపాదనకే టీఎస్‌పీఎస్సీ ప్రాధాన్యం

సుప్రీం కోర్టులో కేసు ఉపసంహరణకు అవకాశం

ఇతర పోస్టులపైనా కసరత్తు, త్వరలో రీషెడ్యూల్!


వివరాలు 2లో..





## 3 నెలల్లోగా ట్రాఫిక్ హోంగార్డుల భర్తీ



ఆలోగా ఇతర విభాగాల వారిని రప్పించి సేవలు వినియోగించుకోండి

రద్దీ సమయాల్లో లా అండ్ ఆర్డర్ పోలీసులనూ ఉపయోగించుకోండి

ట్రాఫిక్ నిర్వహణపై సమగ్ర ప్రణాళిక రూపొందించండి: రేవంత్

హైదరాబాద్, జనవరి 31 అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌లో ట్రాఫిక్ నియంత్రణను పోలీస్ విభాగం అత్యంత ప్రాధాన్య అంశంగా తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా గ్రేటర్ సిటీ ట్రాఫిక్ నియంత్రణ, నిర్వహణపై సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం నిపుణులైన కన్సల్టెన్సీలకు బాధ్యత అప్పగించి ప్రత్యేకంగా అధ్యయనం


వివరాలు 2లో..




## రేపు మధ్యాహ్నం 12 గంటలకు శాసనసభకు కేసీఆర్

హైదరాబాద్ : బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గురువారం మధ్యాహ్నం 12 గంటలకు శాసనసభకు చేరుకోనున్నారు. ప్రతిపక్ష నేత ఛాంబర్‌లో కేసీఆర్ పూజలు చేయన ున్నారు. అనంతరం సభాపతి గడ్డం ప్రసాద్ సమక్షంలో కేసీఆర్ గజ్వేల్


వివరాలు 2లో..


## అడ్డగోలు 'విద్యుత్తు' కొలువులు

ఒక్కో పోస్టుకు రూ.30 లక్షలు?

దొడ్డిదారిలో చేరిన వారికి నెలకు రూ.లక్ష జీతం

పథకం ప్రకారం తొలుత మేనేజ్‌మెంట్ ట్రైనీలు..

పాలక మండలిలో ఆమోదం

తాజాగా వెలుగులోకి ఐదు కొలువుల బాగోతం



హైదరాబాద్, జనవరి 31 విద్యుత్తు సంస్థల్లో దొడ్డిదారి నియామకాల బాగోతాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. అర్హతలు లేకున్నా.. కనీసం నియామక నోటిఫికేషన్లలో అర్హత సాధించని వారికి కూడా పెద్ద జీతాల కొలువులను కట్టబెట్టారు. ఇందుకోసం ఒక్కో పోస్టుకు రూ.30 లక్షల మేర వసూలు చేశారనే ఆరోపణలు వస్తున్నాయి. పరీక్షలు రాస్తే.. అర్హత సాధించలేని వారికి ఏకంగా నెలకు రూ.లక్ష వచ్చే కొలువులను కట్టబెట్టారు. ఇప్పటికే జెన్‌కోలో మాజీ సీఎం మేనల్లుడి భార్యకు కొలువును కట్టబెట్టిన విషయం వెలుగు చూసింది. తాజాగా మరో ఐదుగురిని ఇదేవిధంగా పెద్ద పోస్టుల్లో శాశ్వత ప్రాతిపదికన నియమించినట్లు తేలింది. 2018లో జెన్‌కోలో ఎలాంటి నోటిఫికేషన్లు ఇవ్వకుండానే 12 మందిని మేనేజ్‌మెంట్ ట్రైనీ/స్టూడెంట్స్ ట్రైనీగా నియమించారు. కాంట్రాక్ట్ ఒప్పందంపై.. నెలకు రూ.20


వివరాలు 2లో..


## నంది.. ఇక గద్దర్ అవార్డు

ఇదే శాసనం.. నా మాటే జీవో : సీఎం రేవంత్ రెడ్డి గద్దర్ జయంతి కార్యక్రమంలో కీలక ప్రకటన

హైదరాబాద్, రవీంద్రభారతి, జనవరి 31( నంది అవార్డులు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. నంది అవార్డులను ఇక మీద గద్దర్ అవార్డులుగా అందిస్తామని ప్రకటించారు. వచ్చే ఏడాది గద్దర్ జయంతి రోజున కవులు, కళాకారులు, సినీ ప్రముఖులకు గద్దర్ అవార్డు అందజేస్తామని వెల్లడించారు. ప్రజా యుద్ధ నౌక గద్దర్ జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో


వివరాలు 2లో..






## ఆ నోటీసులు నాకు కాదు.. కోమటిరెడ్డికి పంపండి..


వివరాలు 2లో..


### ఏసీసీ చీఫ్‌గా మూడోసారి

## ఎన్నికైన జై షా..

### ఆ పదవికి పోటీ లేనట్టేనా..?



భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) సెక్రటరీ జై షా మరోసారి ఆసియన్ క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. ఏసీసీ చైర్మన్‌గా ఎన్నికవడం జై షాకు ఇది వరుసగా మూడోసారి కావడం గమనార్హం. శ్రీలంక క్రికెట్ అధ్యక్షుడు షమ్మి సిల్వ జై షా అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించగా ఏసీసీ సభ్యులంతా దానికి మద్దతు పలికారు. ఇండోనేషియాలోని బాలి వేదికగా జరిగిన ఏసీసీ వార్షిక సాధారణ


వివరాలు 2లో..


### జారండ్ సీఎం హేమంత్ సోరెన్ రాజీనామా..

## కొత్త సీఎంగా చంపై సోరెన్..!

ముఖ్యమంత్రి పదవికి హేమంత్ సోరెన్ రాజీనామా చేశారు. భూ కుంభకోణం కేసులో ఈడీ ఆయనపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నది. ఈ క్రమంలో ఆయనను అరెస్టు చేసే అవకాశం ఉండడంతో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. రాజ్‌భవన్‌కు చేరుకొని గవర్నర్‌కు రాజీనామా సమర్పించారు. ఆయన రాజీనామా నేపథ్యంలో జార?ండ్ ముక్తి మోర్చా శాసన సభ్యులు రాజ్‌భవన్‌కు చేరుకున్నారు. జేఎంఎం ఎమ్మెల్యేల వెంట కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సైతం ఉన్నారు. రాజీనామా నేపథ్యంలో చంపై సోరెన్‌ను శాసనసభ పక్ష నేతగా


వివరాలు 2లో..






# 3 నెలల్లోగా ట్రాఫిక్ హోంగార్డుల భర్తీ



హైదరాబాద్, జనవరి 31 అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌లో ట్రాఫిక్ నియంత్రణను పోలీస్ విభాగం అత్యంత ప్రాధాన్య అంశంగా తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా గ్రేటర్ సిటీ ట్రాఫిక్ నియంత్రణ, నిర్వహణపై సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం నిపుణులైన కన్సల్టెన్సీలకు బాధ్యత అప్పగించి ప్రత్యేకంగా అధ్యయనం చేయించాల?న్నారు. బుధవారం గ్రేటర్ హైదరాబాద్‌లో ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో పెరిగిన వాహనాల సంఖ్యకు అనుగుణంగా ట్రాఫిక్ సిబ్బంది అందుబాటులో లేరని చర్చకు వచ్చింది. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి.. ట్రాఫిక్‌కు అవసరమైన మేర హోంగార్డుల నియామకాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ ప్రక్రియను మూడు నెలల్లోగా పూర్తిచేయాలని, వారికి తగిన శిక్షణ ఇవ్వాలన్నారు. అయితే ఈ నియామకాలు పూర్తయ్యేలోపు.. ఇతర విభాగాల్లో పనిచేస్తున్న హోంగార్డులను ట్రాఫిక్ విభాగానికి రప్పించి, వారి సేవలను వినియోగించుకోవాలని నిర్దేశించారు. రద్దీ ఎక్కువగా ఉండే సమయాల్లో (పీక్ అవర్స్‌లో) గ్రేటర్ సిటీ ట్రాఫిక్ కంట్రోల్ విధులకు లా అండ్ ఆర్డర్ పోలీసులను కూడా వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ట్రాఫిక్ పోలీసస్టేషన్ల స్థాయిని అప్‌గ్రేడ్ చేయాలని, సరిపడ సంఖ్యలో సిబ్బంది నియామకాలు చేపడుతామని చెప్పారు. నగరంలో రహదారులు, జంక్షన్ల విస్తరణపై దృష్టి పెట్టాలని, రద్దీ ఎక్కువగా ఉండే జంక్షన్లలో ఎల్బీనగర్ జంక్షన్ తరహాలో సబ్‌వే, అండర్‌పాస్, సర్ఫేస్ వేలను ఎక్కడెక్కడ నిర్మించాలి, అందుకు ఆయా ప్రాంతాల్లో ఉన్న సాధ్యాసాధ్యాలేంటన్నది గుర్తించాలని అన్నారు. నిర్మాణాలను చేపట్టేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. సిటీ పరిధిలో అన్ని జంక్షన్లు, రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో కేవలం ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థపై ఆధారపడకుండా ట్రాఫిక్ సిబ్బంది అక్కడ ఉండేలా ఏర్పాట్లు చేయాలన్నారు. టూ వీలర్ ట్రాఫిక్ ఇంటర్‌సెప్టర్స్‌పై ఎస్ఐలు, కానిస్టేబుళ్లను పంపించి ట్రాఫిక్ జామ్ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

పోలీస్, మునిసిపల్ అధికారులు సమన్వయంతో వ్యవహరించాలి..
హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పోలీస్ అధికారులు, మునిసిపల్ జోనల్ కమిషనర్లు సమన్వయంతో ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నెలకోసారి సమావేశమై ట్రాఫిక్ ఇబ్బందులు, వాటిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలను సమీక్షించాలన్నారు. నగరంలో పార్కింగ్ సమస్యను అధిగమిస్తే ట్రాఫిక్ ఇబ్బందులు తొలగిపోతాయని సమావేశంలో చర్చకు వచ్చింది. అందుకు పరిష్కారంగా వీలైనన్ని చోట్ల మల్టీ లెవల్ కార్ పార్కింగ్ సెంటర్ల నిర్మాణాలను ప్రోత్సహించాలని, పార్కింగ్ సెంటర్ల ఏర్పాటుకు ముందుకొచ్చే వారికి ప్రభుత్వ పరంగా రాయితీలు ఇవ్వాలని సీఎం సూచించారు. అందుకు అవసరమైన ప్రత్యేక పార్కింగ్ పాలసీని రూపొందించాలన్నారు. అంతేకాకుండా.. హైదరాబాద్‌లో బహుళ అంతస్తుల భవనాలకు అనుమతులు ఇచ్చేటపుడు ఆ ప్రాంతంలో ఉండే ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకోవాలని ఆదేశించారు. హెచ్ఎండిఏ పరిధిలో లే అవుట్లకు అనుమతులు ఇచ్చేటపుడు ఆయా ప్రాంతంలో రోడ్లు, పార్కులు, మౌలిక వసతులకు ఎంత స్థలం కేటాయించాలనే ప్రమాణాలను పునఃపరిశీలించాలన్నారు. సమీక్షలో సీఎస్ శాంతికుమారి, డీజీపీ రవిగుప్తా, సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, మునిసిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రోస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**వ్యక్తిగత వాహనాల్లో టాప్ 2లో గ్రేటర్ సిటీ..**

సమీక్ష సందర్భంగా పోలీసు అధికారులు ముఖ్యమంత్రి రేవంత్‌కు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా గ్రేటర్ హైదరాబాద్ ట్రాఫిక్ వివరాలను తెలిపారు. దీని ప్రకారం.. వ్యక్తిగత వాహనాల్లో హైదరాబాద్ నగరం దేశంలోనే రెండో స్థానంలో ఉంది. మొదటి స్థానంలో ఉన్న బెంగళూరులో ప్రతి 1000 మందికి 827 వాహనాలుంటే.. హైదరాబాద్‌లో 800 ఉన్నాయి. ఢిల్లీలో 521 చొప్పున ఉన్నాయి. జీహెచ్ఎంసీ ఏరియా 650 చదరపు కిలోమీటర్లలో ఉండగా.. ఇందులో 9వేల కిలోమీటర్ల మేర రహదారులున్నాయని అధికారులు సీఎంకు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో కోటి జనాభా ఉందని, అందులో దాదాపు 80 లక్షల మందికి వాహనాలున్నాయని వివరించారు. నగరంలో 282 ఇంటెలిజెంట్ ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థ ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ప్రతి వెయ్యి మంది ప్రయాణికులకు 30 బస్సులు అందుబాటులో ఉన్నాయని, కనీసం 60 బస్సులైనా ఉంటే.. మంచి ప్రయాణ సౌకర్యాన్ని కల్పించినట్లవుతుందని తెలిపారు.

# గ్రూప్-1పై దారెటు!

**హైదరాబాద్, జనవరి 31** గ్రూపు-1 పోస్టుల భర్తీపై ఎలా ముందుకెళ్లాలన్న అంశంపై తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ (టీఎసపీఎస్సీ) అ?ధికారులు కసరత్తు మొదలుపెట్టారు. పోస్టుల సంఖ్యను పెంచినా భర్తీ ప్రక్రియకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండడానికి వీలుగా ప్రతిపాదనలు రూపొందిస్తున్నారు. ప్రధానంగా సుప్రీం కోర్టులో ఉన్న కేసును ఉపసంహరించుకుని, గతంలో నిర్వహించిన పరీక్షను రద్దు చేసి, అనుబంధ నోటిఫికేషన్ జారీ చేయాలని భావిస్తున్నారు. అనంతరం పరీక్ష నిర్వహించి, పోస్టులు భర్తీ చేయాలని చూస్తున్నారు. ఇది కాకుండా మరో ప్రతిపాదన కూడా అధికారుల దృష్టిలో ఉన్నా దానికి పెద్దగా ప్రాధాన్యత ఇవ్వడం లేదు. ఈ రెండు ప్రతిపాదనల్లో ప్రభుత్వం ఆమోదించే దానిని అమలు చేయాలని భావిస్తున్నారు. ఈ పోస్టుల భర్తీలో ఇప్పటికే తీవ్ర జాప్యం జరిగినందున మరోసారి అలాంటి పొరపాటు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. అలాగే మిగిలిన పోస్టుల భర్తీ ప్రక్రియపై కూడా అధికారులు దృష్టి సారించారు. టీఎసపీఎస్సీ ఛైర్మన్‌గా రిటైర్డ్ డీజీపీని, కొంతమంది సభ్యులను నియమించిన సంగతి తెలిసిందే. దాంతో కమిషన్ తన పని మొదలు పెట్టింది. ప్రతీ రోజు సమావేశమవుతూ పోస్టుల భర్తీని ఎలా పూర్తి చేయాలన్న అంశంపై చర్చిస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రూపు-1 పోస్టుల ఖాళీలను పంపించాలని తాజాగా ఆర్థిక శాఖ అధికారులు ఇతర శాఖలను సమాచారం అడిగారు. గతంలో నోటిఫికేషన్‌లో పేర్కొన్న వాటితో పాటు కొత్త పోస్టుల వివరాలు కూడా సేకరిస్తున్నారు. దాంతో గతంలోని పోస్టులకు అదనంగా మరికొన్ని నోటిఫికేషన్‌లో చేర్చే అవకాశం కనిపిస్తోంది. అదే జరిగితే ప్రస్తుతం మధ్యలో ఉన్న పోస్టుల భర్తీ ప్రక్రియను ఉలా నిర్వహిస్తారనే అంశంపై నిరుద్యోగుల్లో చర్చ జరుగుతోంది. గత ప్రభుత్వ హయాంలో 503 గ్రూపు-1 పోస్టుల భర్తీ కోసం ఏప్రిల్ 28, 2022న నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ పోస్టుల కోసం సుమారు 3.80 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారు. మొదటిసారి నిర్వహించిన పరీక్షను పేపర్ లీకేజీ కావడంతో రద్దు చేశారు. రెండోసారి పరీక్ష నిర్వహించి, తుది 'కీ' కూడా విడుదల చేశారు. అయితే కొంతమంది అభ్యర్థులు పరీక్ష నిర్వహణలో లోపాలు ఉన్నాయని, అధికారులు పొరపాట్లు చేశారని కోర్టులో కేసు వేశారు. ముఖ్యంగా నోటిఫికేషన్‌లో పేర్కొన్నట్టు బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలు పరచలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. విచారణ అనంతరం పరీక్షను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చింది. దీనిపై టీఎసపీఎస్సీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. కేసు విచారణకు రావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ప్రభుత్వం మారిపోయింది. పాత కమిషన్ రాజీనామా చేసింది. కొత్త కమిషన్ ఏర్పడింది.

## జారండ్ సీఎం హేమంత్ సోరెన్ రాజీనామా.. కొత్త సీఎంగా చంపై సోరెన్..!

డ్ జార?ండ్ సీఎం విచారణ ఈడీ విచారణ నేపథ్యంలో రాంచీలోని రాజ్‌భవన్, సీఎం నివాసం, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాలయానికి వంద మీటర్ల పరిధిలో 144 సెక్షన్‌ను విధించారు. సీఎం సోరెన్ నివాసం ఆవరణలోకి రెండు మినీ బస్సులు తీసుకువచ్చారు. అలాగే పెద్ద సంఖ్యలో బలగాలను మోహరించారు.ల్యాండ్ కుంభకోణానికి సంబంధించిన కేసులో విచారిస్తుండగా.. ఈడీ అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. హేమంత్ సోరెన్‌ను ఇదే కేసులో గతంలో జనవరి 20న ప్రశ్నించగా.. ఆ రోజు విచారణ పూర్తి కాలేదని ఓ అధికారి తెలిపారు. ఇప్పటి వరకు ఆయనను ఏడుగంటలకుపైగా విచారించారు. జార?ండ్‌లో 'మాఫియా భూ యాజమాన్యాన్ని అక్రమంగా మార్చే పెద్ద రాకెట్' దర్యాప్తులో భాగంగా సోరెన్‌ను విచారిస్తున్నట్లు ఈడీ అధికారులు తెలిపారు. చంపై సోరెన్‌ను శాసనసభపక్ష నేతగా ఎన్నుకున్నామని జార?ండ్ మంత్రి బన్నా గుప్తా వెల్లడించారు. బన్నా గుప్తా సైతం రాజ్‌భవన్‌కు చేరిన వారిలో ఉన్నారు. చంపై సోరెన్ ప్రమాణస్వీకారానికి ఆహ్వానించాలని కోరుతామని చెప్పారు.భూ ఒప్పందానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో హేమంత్ సోరెన్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారించడాన్ని వ్యతిరేకిస్తూ వందలాది మంది కార్మికులు, అధికార జార?ండ్ ముక్తి మోర్చా (%జీవీవీ%) మద్దతుదారులు నిరసన వ్యక్తం చేశారు. రాంచీలోని మోర్హబడి మైదానంలో భేటీ అయ్యారు. హేమంత్ సోరెన్‌ను బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుందని మద్దతుదారులు ఆరోపించారు. జంషెడ్‌పూర్ నుంచి రాంచీకి చేరిన జేఎంఎం నేత జర్నా పాల్ మాట్లాడుతూ హేమంత్ సోరెన్ గిరిజనుడు కావడంతోనే టార్గెట్ చేస్తున్నారని విమర్శించారు. ఆయన తమకు దేవుడిలాంటివాడని.. ఆయన కోసం ఎంతవరకైనా వెళ్లొచ్చన్నారు. ఆయన జైలుకు వెళితే.. తాము కూడా ఆయన వెంట వెళ్తామన్నారు.1

## ఏసీసీ చీఫ్‌గా మూడోసారి ఎన్నికైన జై షా.. ఆ పదవికి పోటీ లేనట్టేనా..?

భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) సెక్రటరీ జై షా మరోసారి ఆసియన్ క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. ఏసీసీ చైర్మన్‌గా ఎన్నికవడం జై షాకు ఇది వరుసగా మూడోసారి కావడం గమనార్హం. శ్రీలంక క్రికెట్ అధ్యక్షుడు షమ్మి సిల్వ జై షా అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించగా ఏసీసీ సభ్యులంతా దానికి మద్దతు పలికారు. ఇండోనేషియాలోని బాలి వేదికగా జరిగిన ఏసీసీ వార్షిక సాధారణ సమావేశం (ఏజీఎం)లో జై షాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఏసీసీ ప్రకటించింది.

%జై షా తొలిసారి 2021లో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు నజ్ముల్ హసన్ వారసుడిగా ఈ బాధ్యతలు చేపట్టాడు. జై షా హయాంలో ఏసీసీ.. 2022లో ఆసియా కప్ టీ20, 2023లో వన్డే ఫార్మాట్ లలో ఈ టోర్నీని విజయవంతంగా నిర్వహించారు. ఏసీసీ చైర్మన్‌గా ఎన్నికవడంపై జై షా స్పందిస్తూ.. 'ఏసీసీ బోర్డు నాపై నమ్మకముంచినందుకు ధన్యవాదాలు. ఆసియాలో ఇంకా ఈ క్రీడ (క్రికెట్)ను విస్తరించేందుకు మా వంతు కృషి చేస్తాం..' అని అన్నాడు. జై షా హయాంలో బంగ్లాదేశ్, ఇండియా, పాకిస్తాన్, శ్రీలంకలు క్రికెట్ పవర్ హౌస్‌గా మారాయని షమ్మి సిల్వ తెలిపాడు.



మరి దాని పరిస్థితేంటి..?
వాస్తవానికి జై షా ఏసీసీ చైర్మన్ పదవితో పాటు బీసీసీఐ సెక్రటరీగానూ వైదొలుగుతాడని, ఆయన ఈ ఏడాది నవంబర్‌లో అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తాడని వార్తలు వచ్చాయి. కానీ తాజాగా జై షా ఏసీసీ చైర్మన్‌గా మూడోసారి ఎన్నికవడంతో మరి ఐసీసీ చైర్మన్ పరిస్థితి ఏంటని, జై షా ఆ పోటీ నుంచి తప్పుకున్నాడా..? అని క్రికెట్ వర్గాలలో వాదనలు వినిపిస్తున్నాయి.

# నంది.. ఇక గద్దర్ అవార్డు

హైదరాబాద్, రవీంద్రభారతి, జనవరి 31( నంది అవార్డులు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. నంది అవార్డులను ఇక మీద గద్దర్ అవార్డులుగా అందిస్తామని ప్రకటించారు. వచ్చే ఏడాది గద్దర్ జయంతి రోజున కవులు, కళాకారులు, సినీ ప్రముఖులకు గద్దర్ అవార్డు అందజేస్తామని వెల్లడించారు. ప్రజా యుద్ధ నౌక గద్దర్ జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ నంది అవార్డులపై ప్రకటన చేశారు. అలాగే, మాజీ సీఎం కేసీఆర్‌పై నిప్పులు చెరిగారు. కొంతకాలంగా నిలిచిపోయిన నంది అవార్డులను సినీ ప్రముఖులు, కళాకారులు నుంచి వచ్చిన వినతుల మేరకు పునరుద్ధరిస్తున్నామని సీఎం ఈ సందర్భంగా అన్నారు. తెలంగాణ లెజెండ్, బ్రాండ్ అంబాసిడర్ అయిన గద్దర్ పేరిట ఆ పురస్కారాలు అందజేస్తామని, ఇదే శాసనం.. నా మాటే జీవో.. అని ముఖ్యమంత్రి ప్రకటించారు. దీంతో వేదికపై ఉన్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఇతర నేతలు సీఎంను ఆలింగనం చేసుకున్నారు. గద్దర్ కుటుంబసభ్యులు ధన్యవాదాలు తెలిపారు. రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం గద్దర్‌కు ఇచ్చే గొప్ప అవార్డు, రివార్డు అని కొనియాడారు. ఇక, రాష్ట్రంలో ఓ జిల్లాకు గద్దర్ పేరు పెట్టాలని, ట్యాంక్‌బండ్‌పై గద్దర్ విగ్రహం పెట్టాలని అంతకుముందు సభలో పాల్గొన్న ప్రముఖులు చేసిన విజ్ఞప్తులపై కూడా సీఎం సానుకూలంగా స్పందించారు. కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.

**గద్దర్‌ను కలిస్తే వెయ్యి ఏనుగుల బలం..**

గద్దర్‌తో ఉన్న అనుబంధాన్ని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రాష్ట్రంలోని అరాచక, నియంత పాలనను చూసి నిరాశకు లోనైనప్పుడు తాను గద్దర్‌ను కలిసేవాడినని, వెయ్యి ఏనుగుల బలం వచ్చేదని సీఎం తెలిపారు. గద్దర్ ఇచ్చిన స్ఫూర్తితోనే ప్రజలకు అనుమతి లేని ఇనుప కంచెల గడీలను బద్దలుకొట్టి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రజాపాలన రావాలని ఆకాంక్షించే భట్టి విక్రమార్క పాదయాత్రలో పాల్గొని గద్దర్ సంఘీభావం తెలిపారన్నారు. 'పొలిటిషియన్‌తో కొట్లాడడం సులువు. క్రిమినల్‌తో పోట్లాడటం అంతకంటే సులువు.. నీ ఎదురుగా ఉన్న కేసీఆర్ పొలిటిషియన్ కాదు క్రిమినల్ అని గద్దర్ చెప్పేవారు" అని రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. కేసీఆర్ క్రిమినల్ పొలిటిషియన్ కావడం వల్లే ప్రతి పనిని అడ్డుకుని శాపనార్థాలు పెడుతున్నారని ఆరోపించారు. నిక్కర్ పార్టీ, లిక్కర్ పార్టీ ఒక్కటై కాంగ్రెస్ రాకుండా అడ్డుకున్నారని బీజేపీ, బీఆర్ఎసను ఉద్దేశిస్తూ సీఎం అన్నారు. ప్రజలు మొన్నటి ఎన్నికల్లో లిక్కర్ పార్టీని ఓడించారని వచ్చే ఎన్నికల్లో నిక్కర్ పార్టీని ఓడిస్తారని ఎద్దేవా చేశారు.

# అడ్డగోలు 'విద్యుత్తు' కొలువులు

హైదరాబాద్, జనవరి 31 విద్యుత్తు సంస్థల్లో దొడ్డిదారి నియామకాల బాగోతాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. అర్హతలు లేకున్నా.. కనీసం నియామక నోటిఫికేషన్లలో అర్హత సాధించని వారికి కూడా పెద్ద జీతాల కొలువులను కట్టబెట్టారు. ఇందుకోసం ఒక్కో పోస్టుకు రూ.30 లక్షల మేర వసూలు చేశారనే ఆరోపణలు వస్తున్నాయి. పరీక్షలు రాస్తే.. అర్హత సాధించలేని వారికి ఏకంగా నెలకు రూ.లక్ష వచ్చే కొలువులను కట్టబెట్టారు. ఇప్పటికే జెన్‌కోలో మాజీ సీఎం మేనల్లుడి భార్యకు కొలువును కట్టబెట్టిన విషయం వెలుగు చూసింది. తాజాగా మరో ఐదుగురిని ఇదేవిధంగా పెద్ద పోస్టుల్లో శాశ్వత ప్రాతిపదికన నియమించినట్లు తేలింది. 2018లో జెన్‌కోలో ఎలాంటి నోటిఫికేషన్లు ఇవ్వకుండానే 12 మందిని మేనేజ్‌మెంట్ ట్రైనీ/స్టూడెంట్స్ ట్రైనీగా నియమించారు. కాంట్రాక్ట్ ఒప్పందంపై.. నెలకు రూ.20 వేల వేతనంతో నియామకాలు జరిపారు. ఇక్కడ అక్రమార్కులు జాబ్ పర్మినెంట్ పేరుతో వీరితో బేరసారాలకు దిగారనే ఆరోపణలున్నాయి. రూ.30 లక్షల దాకా డిమాండ్ చేయడంతో.. ఐదుగురు కాంట్రాక్ట్ ఉద్యోగులు మాత్రం అందుకు ఒప్పుకొన్నట్లు తెలిసింది. అంతే.. 2019 డిసెంబరు 10న జరిగిన జెన్‌కో 41వ పాలక మండలి సమావేశంలో వీరిని జెన్‌కోలో విలీనం చేసుకునే ప్రతిపాదనను లేవనెత్తారు. దానికి ఆమోదం లభించేలా చేశారు. దాంతో.. 2020 మార్చిలో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్స్(జేఏవో)గా వీరిని నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. 2022 మార్చికల్లా వీరు రెండేళ్ల ప్రొబేషనరీని పూర్తిచేసుకోవడంతో.. ఆ కొలువులు పర్మినెంట్ అయ్యాయి. నోటిఫికేషన్లు ఇచ్చి, పరీక్షలను నిర్వహిస్తే.. కనీసం అర్హత సాధించలేని వారికి శాశ్వత ఉద్యోగాలు దక్కడం జెన్‌కోలో చర్చనీయాంశంగా మారింది. గత నోటిఫికేషన్లలో జరిగిన పరీక్షలో వీరంతా అనర్హులైనట్లు సమాచారం. నిజానికి ఎంటెక్, బీటెక్, ఎంబీఏ వంటి ఉన్నత విద్యను అభ్యసించిన వారికీ విద్యుత్తు సంస్థల్లో ఆటిజన్లుగా నియమించుకుంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో.. అర్హతలే లేనివారికి పెద్ద జీతాల కొలువులు కట్టబెట్టడం గమనార్హం. కాగా వరుస ఆరోపణల నేపథ్యంలో జెన్‌కో డైరెక్టర్(హెచ్ఆర్) తన ఉద్యోగానికి రాజీనామా చేశారు.

# రేపు మధ్యాహ్నం 12 గంటలకు శాసనసభకు కేసీఆర్

హైదరాబాద్ : బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గురువారం మధ్యాహ్నం 12 గంటలకు శాసనసభకు చేరుకోనున్నారు. ప్రతిపక్ష నేత ఛాంబర్‌లో కేసీఆర్ పూజలు చేయనున్నారు. అనంతరం సభాపతి గడ్డం ప్రసాద్ సమక్షంలో కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేయనున్నారు. తుంటికి ఆపరేషన్ కావడంతో డాక్టర్ల సూచన మేరకు కేసీఆర్ గత కొంతకాలంగా విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇటీవల కర్ర సాయంతో నడవగలుగుతున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరినీ ఆహ్వానించారు.

## ఆ నోటీసులు నాకు కాదు.. కోమటిరెడ్డికి పంపండి..

తనపై పరువు నష్టం దావా వేస్తానని కాంగ్రెస్ తెలంగాణ మాజీ ఇన్‌ఛార్జి మాణిక్యం చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కౌంటర్ వేశారు. నోటీసులు ఎవరికి పంపాలో తెలియక మాణిక్కం ఠాకూర్ అయోమయంలో ఉన్నారని.. ఈ గందరగోళంతోనే నోటీసులను తప్పుడు అడ్రస్‌కు పంపించినట్లు ఉన్నారని ఎద్దేవా చేశారు.

టీపీసీసీ చీఫ్ పదవి కోసం రేవంత్ రెడ్డి నుంచి ముడుపులు తీసుకున్నారని చేసిన ఆరోపణలపై పరువు నష్టం దావా వేశానని.. దీనిపై వారం రోజుల్లోనే సమాధానం ఇవ్వాలని మాణిక్కం ఠాగూర్ ట్విట్టర్ వేదికగా తెలిపారు. ఈ మేరకు కేటీఆర్‌కు పంపిన పరువు నష్టం దావా డాక్యుమెంట్‌ను షేర్ చేశారు. దీనిపై స్పందించిన కేటీఆర్.. పీసీసీ ప్రెసిడెంట్ పదవి కోసం రేవంత్ రెడ్డి 50 కోట్లు లంచం ఇచ్చారని మీ పార్టీ నేత కోమటిరెడ్డి వెంకటరెడ్డినే ఆరోపించారని మాణిక్కం ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లారు. తాను కేవలం కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై మీడియాలో వచ్చిన వార్తలనే ప్రస్తావించానని తెలిపారు.

# ప్రాథమికోన్నత పాఠశాలల పనివేలలు మార్చాలి



జనవాహిని న్యూస్ (ప్రతినిధి) జనవరి 31

మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల లో టి. ఎస్ . యు.టి.ఎప్ మహాసభ బుధవారం నాడు మహమ్మదాబాద్ లో నిర్వహించు కోవడం జరిగింది ఈ సమావేశంలో జిల్లాప్రధానకార్యదర్శి రవికుమార్ వికారాబాద్ జిల్లా కార్యదర్శులు సలీం .సత్యనారాయణ గండీడ్ మండల అధ్యక్షులు గంటా శ్రీనివాస్ మరియు మహమ్మదాబాద్, గండీడ్ మండల సభ్యులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా మహమ్మదాబాద్ మండల అధ్యక్షులు %వా%.వెంకటయ్య గారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రాథమికోన్నత పాఠశాలల పనివేలలు ఇంతకు ముందులాగే ఉదయం 9 గంటలనుంచి సాయంత్రం 4:15 వరకు ఉండేలా మార్చాలని కోరడం జరిగింది. వివిధ అంశాల గురించి చర్చించిన తరువాత మహమ్మదాబాద్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులు గా వెంకటయ్య ముకర్లాబాద్, ప్రధాన కార్యదర్శి గా .సాయన్న ( షక్ పల్లీ, ఉపాధ్యక్షులుగా .గౌరమ్మ - చౌదర్పల్లి, .వెంకటేష్ - బొట్లగడ్డ తాండా, కోశాధికారి

## బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డిని ఘనంగా సన్మానించిన బిజెపి నాయకులు



పటాన్చెరు జనవరి 31 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)

పటాన్చెరు నియోజకవర్గ లోని మండల్ ఖద్ధనూరు గ్రామం నుండి మరియు తెల్లాపూర్ మున్సిపల్ సంగారెడ్డి జిల్లా నుండి బిజెపి నాయకులు నూతన అధ్యక్షురాలుగా నియమితులైన గోదావరి అంజి రెడ్డి ని తన నివాసంలో మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ బిజెపి నాయకులు మల్లేపల్లి రాజేందర్ రెడ్డి. నరసింహారెడ్డి. శంషాబాద్ రాజు. రాంబాబు గౌడ్. శ్రీధర్ రెడ్డి. మాణిక్ రెడ్డి. సురేష్. శ్రీనివాస్. కృష్ణ. గిరి. రామచంద్ర రెడ్డి. ఎం శ్రీనివాస్. మరియు బిజెపి నాయకులు జి జ్ఞానేశ్వర్ యాదవ్. ఏం రాజు. మల్లికార్జున్ రెడ్డి. కార్తిక్ యాదవ్. తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి ఎనిమిదో వార్షికోత్సవ జాతర ఉత్సవంలో పాల్గొన్న ఎన్ ఎం ఆర్ వ్యవస్థాపక అధ్యక్షులు నీలం మధు ముదిరాజ్




పటాన్చెరు జనవరి 31 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)

పటాన్చెరు ఎన్ ఎం ఆర్ వ్యవస్థాపక అధ్యక్షులు నీలం మధు ముదిరాజ్ నర్సాపూర్ నియోజకవర్గం, పట్టణంలో పోచమ్మ తల్లి 8వ వార్షికోత్సవ,జాతర మహోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు నీలం మధు ముదిరాజుకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఉత్సవ నిర్వాహకులు నీలం మధు ముదిరాజ్‌ను ఘనంగా సత్కరించారు. పోచమ్మ అమ్మవారు ప్రజలందరినీ సుఖసంతోషాలతో సుభిక్షంగా చూడాలని ఆయన కోరి ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయాలను అభివృద్ధి చేయడంతో ఆధ్యాత్మిక వాతావరణంచోటుచేసుకుంటుందని ఆయన తెలిపారు. దీనితో ప్రజలందరికి మంచి జరుగుతుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, జాతర నిర్వాహకులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

### - తెలంగాణ ఫిషరీష్ సొసైటీ వ్యవస్థాపకులు పిట్టల రవీందర్ ముదిరాజ్



పటాన్చెరు జనవరి 31 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం లోనిగడ్డ పోతారం పులిగిల్ల ఫంక్షన్ హాల్ లోసంగారెడ్డి జిల్లా ఫిషరీస్ సొసైటీ అధ్యక్షుడు సుంకర బోయిన మహేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నూతనమండల అధ్యక్షులను మున్సిపాలిటీ అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది . ఈ ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఫిషరీస్ సొసైటీ అధ్యక్షులు పిట్టల రవీందర్ విచ్చేయడం జరిగింది.వారు మాట్లాడుతూ మత్స్యకారులు ప్రధాన జీవనాధార మైన చెరువుకుంటలను ప్రభుత్వం కాపాడాలని కోరారు రిజర్వాయర్ లో సోలార్ సిస్టంని ఏర్పాటు చేయొద్దని డిమాండ్ చేశారు నూతన సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షునిగా గారాల శ్రీను ప్రధాన కార్యదర్శిగా గారల మల్లేష్ కార్యదర్శిగా పర్వతాలు గోపాల్ పటాన్చెరు నియోజవర్గ మహిళ అధ్యక్షురాలుగా నీలం లత ఉపాధ్యక్షులుగా పూజలపురం వీరేష్ ప్రధాన కార్యదర్శి చింతల వీరేష్ జిన్నారం మండలం మహిళా అధ్యక్షురాలుగా అంబటి కృపారాణిజిన్నారం మండల అధ్యక్షులుగా మాచునూరి వెంకటేష్ గుమ్మడిదల మండల అధ్యక్షుడుగా కొరివి సురేష్ అమీన్పూర్ మండలం అధ్యక్షులుగా మన్నె రాములు రామచంద్రపురం మండల అధ్యక్షులుగా బాలకృష్ణ కంది మండల అధ్యక్షుడుగా కృష్ణ పటాన్చెరు మండల అధ్యక్షులుగా ఆకుల చంటి బొల్లారం మున్సిపల్ అధ్యక్షుడుగా దంతి శంకర్ మహిళా అధ్యక్షురాలుగా శశికళ అమీన్పూర్ మున్సిపాలిటీ అధ్యక్షునిగా ప్రకాష్ తెల్లాపురం మున్సిపల్ అధ్యక్షులుగా లక్ష్మణ్ కార్యదర్శులను ఉపాధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా నూతన బిజెపి ఉపాధ్యక్షులుగా వంగేటి ప్రతాప్ రెడ్డి నియామకం



సంగారెడ్డి జిల్లా జనవరి 31( జన వాహిని న్యూస్ ప్రతినిధి కావాలి శ్రీనివాస్)

సంగారెడ్డి జిల్లా బిజెపి నూతన ఉపాధ్యక్షులుగా ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి సారధ్యంలో సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన వంగేటి ప్రతాప్ రెడ్డి అధిష్టానం నిర్ణయించడం జరిగింది పార్టీ శ్రేణులు జిల్లా వ్యాప్తంగా పార్టీ ముమ్మరంగా సేవలందిస్తున్న ప్రతాప్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు చెబుతూ సంబరాలు చేసుకోవడం జరిగింది ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడ్డ వ్యక్తికి ఏ టువంటి స్వార్థం లేని నాయకుడికి ఎల్లప్పుడూ పార్టీ గుర్తించి నాకు జిల్లా ఉపాధ్యక్షుడు ఇచ్చినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు పార్టీ కోసం నిరంతరం కష్టపడతానని ఎల్లప్పుడూ ప్రజా సేవలో ఉంటానని నాకు ఇచ్చిన బాధ్యతను శిరసా వహించి ప్రజాక్షేత్రంలో పార్టీ కోసం అహర్నిశలు కష్టపడతారని ఆయన తెలిపారు నా గుర్తింపును నా సేవను పార్టీకి అందించిన విధానాలను గుర్తించి జిల్లా స్థాయిలో ఉన్నతమైన స్థాయి అందించిన పెద్దలకు బిజెపి సీనియర్ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ప్రతి కార్యకర్తకు నాకు సపోర్ట్ ఇచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాపరెడ్డి తెలపడం జరిగింది

# న్యూ ల్యాండ్ పరిశ్రమ సహకారంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫర్నిచర్ అందజేత

### -జిన్నారం మండల ఎంపీపీ రవీందర్ గౌడ్





పటాన్చెరు జనవరి 31 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)

పటాన్చెరు నియోజకవర్గం లోని జిన్నారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కావలసిన ఫర్నిచర్ కోసం జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ న్యూ ల్యాండ్ పారిశ్రామిక యాజమాన్యానికి విజ్ఞప్తి చేయగా వెంటనే స్పందించిన న్యూ ల్యాండ్ పారిశ్రామిక యాజమాన్యం జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఫర్నిచర్ సమకూర్చడం జరిగింది. పంపించిన ఫర్నిచర్ ని మరియు (ఫ్రిడ్జ్. ఆర్వో వాటర్ ఫిల్టర్. పల్స్ మిషన్స్. ప్రింటర్.) జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ న్యూ లాండ్ పరిశ్రమ ప్రతినిధులు చేత ప్రారంభించడం జరిగింది...ఎంపీపీ మాట్లాడుతూ మేము కోరిన వెంటనే న్యూ ల్యాండ్ పరిశ్రమ యజమాన్యం స్పందించి ప్రజలకు కావలసిన వస్తువులను ఫర్నిచర్ ను పంపించడం చాలా సంతోషకరంగా ఉందని అలాగే జిన్నారం మండలంలోని వివిధ గ్రామలలో కూడా సిఎస్ఆర్ నిధులతో న్యూ ల్యాండ్ పరిశ్రమలు తమకు తోచిన సహాయకారాలు అందించేలా కృషి చేయాలని కోరుకున్నారు. ప్రజలకు పరిశ్రమ యజమాన్యాలకు చేదోడు వాదోడుగా సహాయ సహకారాలు అందించుకోని గ్రామ ప్రజలు గ్రామపంచాయతీలు అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు... న్యూ ల్యాండ్ పరిశ్రమ ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామాలకు ప్రజలకు హాస్పిటల్స్ కి స్కూల్ కి మేము తోచిన సహాయ సహకారాలు అన్నివేళలా అందిస్తామని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.. న్యూ ల్యాండ్ పరిశ్రమ యజమాన్య ప్రతినిధులకు ఎంపీపీ. హాస్పిటల్ సిబ్బంది నాయకులు శాలువాతో సత్కరించి అభినందించారు జిన్నారం ఎంపీటీసీ లావణ్య నరేష్ మాట్లాడుతూ న్యూ ల్యాండ్ పరిశ్రమ యాజమాన్యానికి పాఠశాల విద్యార్థులకు కావాల్సిన ప్రొజెక్టర్ మరియు విద్యార్థిని విద్యార్థులకు కావలసిన ల్యాబ్స్ పరికరాలు ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో న్యూ లాండ్ పరిశ్రమ ప్రతినిధులు . హేమచంద్ర. డి వి రెడ్డి. సిహెచ్ రవి. శ్రీ హర్ష రామకృష్ణ. జిన్నారం ఎంపీటీసీ కోరబోయిన లావణ్య నరేష్ డాక్టర్ తారక్ కోమల్ బాల్ రాజ్ శివతేజ వార్డ్ సభ్యులు నవ్య మహేందర్. శ్రీధర్ గౌడ్. శ్రీనివాస్ యాదవ్.. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు యనగండ్ల నరేందర్. పల్నాటి భాస్కర్ కొటేష్ ప్రవీణ్ మల్లేష్ అశోక్ సాయి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిభావాన్ని చాటుకున్న ఎం.డీ.ఆర్ ఫౌండేషన్ కో%-- ఫౌండర్ మాదిరి పృథ్వీరాజ్

### -ఆలయ నిర్మాణానికి 50, వేలు రూపాయలు అందజేత

పటాన్చెరు జనవరి 31 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)

పటాన్చెరుఎం.డీ.ఆర్ ఫౌండేషన్ కో%--%ఫౌండర్ మాదిరి పృథ్వీరాజ్ తన భక్తిభావాన్ని చాటుకున్నారు. పటాన్ చెరు నియోజకవర్గం అమీన్పూర్ మండలం లింగమయ్య కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సీతారాముల అభయాంజనేయ స్వామి దేవాలయం కోసం రూ.50వేలు విరాళంగా అందించారు. ఆలయ నిర్మాణం వేగంగా పూర్తి చేసేందుకు అవసరమైన సహకారాన్ని అందిస్తామన్నారు. ఫౌండేషన్ ద్వారా పటాన్ చెరు నియోజకవర్గంలో వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఆయన గుడుల నిర్మాణానికి తన వంతుగా ముందుకుకొచ్చి సాయం అందించడాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రశంసించారు. కార్యక్రమంలో మల్లేష్, ఆంజనేయులు, శివకుమార్ ఆలయ నిర్వాహకులు, కాలనీ పెద్దలు ఎం డి ఆర్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి అధ్యక్షుని మార్పులో బీసీ సమాజ్ తొలి విజయం..

**జన వాహిని న్యూస్ (ప్రతినిధి) జనవరి 31**

**బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం. శ్రీనివాస్ సాగర్** బిజెపి పార్టీ ఇటీవల ప్రకటించిన జిల్లాల అధ్యక్షుల మార్పు విషయంలో నారాయణపేట జిల్లా అధ్యక్షునిగా మళ్లీ బిసి సామాజిక వర్గానికి చెందిన పి.శ్రీనివాస్ ను నియమించడంలో బీసీ సమాజ్ తన తొలి విజయంగా భావిస్తున్నామని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం శ్రీనివాస సాగర్ అన్నారు. బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పాలమూరు పార్లమెంటు పరిధిలోని రెండు జిల్లాల అధ్యక్షులుగా ఉన్న బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులను తొలగించి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారికి ఇచ్చిన రోజు నుంచి బీసీ సమాజ్ ఆద్వర్యంలో అన్ని నియోజకవర్గాల్లో కుల సంఘాలతో, ప్రజాసంఘాలతో, విద్యార్థి సంఘాలతో కలిసి మేము చేసిన పోరాట ఫలితమే ఈరోజు నారాయణపేట జిల్లా అధ్యక్షునిగా బీసీ అభ్యర్థినీ మళ్ళీ నియమించడంతో తమ పాత్ర ఎంతో ఉందని బీసీ సమాజ్ హర్షం వ్యక్తం చేసింది... త్వరలో జరగబోవు పార్లమెంట్ ఎన్నికల్లో దృష్టిలో పెట్టుకొని బీసీలకు సముచిత స్థానం కల్పిస్తే బీసీ సమాజ్ వారి వెన్నంటే ఉంటుందన్నారు.పాలమూరు పార్లమెంటు నియోజకవర్గంలో 60 నుంచి 70 శాతం ఉన్న బీసీలను దృష్టిలో ఉంచుకొని త్వరలో జరగబోవు పార్లమెంట్



ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బీసీ అభ్యర్థికి ఎంపీ సీటు ప్రకటించాలని డిమాండ్ చేశారు.. పాలమూరు పార్లమెంట్ పరిధిలో బీసీలు గెలిచే అవకాశం ఉంది కనుక కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని బీసీ అభ్యర్థులకే పార్లమెంట్ సీటు కేటాయించాలని ఆయన కోరారు.. లేనిపక్షంలో బీసీ సమాజ్ సరైన సమయంలో తగిన నిర్ణయం తీసుకొని భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తుందన్నారు... ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ కో కన్వీనర్ సవారి సత్యం, ముదిరాజ్ సంఘం నాయకులు ఆశన్న ముదిరాజ్, రజక సంఘం నాయకులు ఆర్ సత్యం పాల్గొన్నారు...

# కేజీబీవీ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

- సర్పంచులకు ఘన సన్మానం
- అలరించిన విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు
- విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి
- ఐనెల్లి సర్పంచ్ స్వప్న జ్యోతి
- గుంత బాస్పల్లి సర్పంచ్ జగదీష్





**తాండూర్ జనవరి 31 జనవాహిని ప్రతినిధి :-** విద్యార్థులు చదువుతోపాటు కళారంగంలో అభివృద్ధి చెందుతూ మరింతగా ఉన్నత స్థాయికి ఎదగాలని ఐనెల్లి గ్రామ సర్పంచ్ స్వప్న జ్యోతి, గుంత బాస్పల్లి సర్పంచ్ జగదీష్ లు విద్యార్థులకు సూచించారు.వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జిన్గుర్తి గేటు సమీపం లో కొనసాగుతున్న (కేజీబీవీ) కస్తూర్బా గాంధీ గురుకుల బాలికల విద్యాలయంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలోమొదటగా సరస్వతి పూజ ,కస్తూర్బా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాతాండూరు లైన్స్ క్లబ్ అధ్యక్షులు బసన్నప్ప ఆత్మీయ అతిథిగా కవయిత్రి మొల్ల కళావేదిక ఫౌండర్ అధ్యక్షులు, బాలల మాస పత్రిక ప్రతినిధి కేవీఎం వెంకట్, పాఠశాల ప్రత్యేక అధికారిని (ఎస్ఓ ) విజయ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా కేజీబీవీ జూనియర్ కళాశాలలో చదువుతున్న పూజ అనే విద్యార్థిని డిజేబుల్ కట్టర్ ప్రాజెక్టుతో ద్వారా ఢిల్లీలో ఇన్స్పైర్ అవార్డును అందుకున్న విద్యార్థినిని ముఖ్య అతిథులు ఘనంగా సన్మానించి అభినందించారు.అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలని క్యారెక్టర్ బిల్డింగ్ అనేది ఉండాలన్నారు. మంచి ఆలోచన విధానంతో సమాజానికి కావలసిన మానవ వనరులుగా ఎదగాలన్నారు . క్లబ్ తరఫున పాఠశాలకు మౌలిక సదుపాయాల విషయంలో సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.పదవ తరగతి ,ఇంటర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించడం కూడా అభినందనీయమన్నారు. రానున్న సార్వత్రిక పరీక్షలలో విద్యార్థులందరూ కూడా మంచి ఫలితాలను సాధించే విధంగా పట్టుదలతో చదవాలన్నారు.ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రత్యేక అధికారిని విజయరత్న,ఉపాధ్యాయ బృందం కలసి గుంత బాసుపల్లి ,ఐనెల్లి సర్పంచు స్వప్న జ్యోతి, గుంత బాస్ పల్లి సర్పంచ్ జగదీష్,ఉపసర్పంచ్లు వెంకట్ గౌడ్గోవిందు లను సన్మానించారు. మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేసి ప్రోత్సహించారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గంగయ్య యాదవ్,శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# జిల్లాలో అన్ని రంగాల యూనిట్లకు వీరి వీరి గా రుణాలు ఇవ్వాలి

- సీఎం రాక సందర్భంగా 100 కోట్ల రుణాలకు శ్రీకారం
- అన్ని వర్గాల రుణాలు విడుదల చేయాలి
- జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 31 (జనవాహిని న్యూస్):** జిల్లాలో అన్ని ప్రాధాన్యత రంగాలకు విరివిగా రుణాలు అందించి పూర్తి లక్ష్యాన్ని సాధించాలని బ్యాంకర్లకు జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి సూచించారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో డిసిసి/ డిఎల్ ఆర్సి సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫిబ్రవరి 5వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా డి ఆర్ డి ఏ, మెప్మా తరపున సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మహిళా సంఘాల సభ్యులకు సూక్ష్మ ప్రణాళికలను సిద్ధం చేసి రూ. 100 కోట్ల రూపాయల చెక్కులను 4వ తేదీ వరకు సిద్ధం చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వికారాబాద్ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్నందున వచ్చే 5 సంవత్సరాలలో జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు బ్యాంకర్లు అన్ని ప్రాధాన్యత రంగాలకు విరివిగా రుణాలు అందించాలని అన్నారు. సూక్ష్మ చిన్న మధ్య తరహా రంగాల అభివృద్ధికి రుణాలు అందించేందుకు పరిశ్రమల శాఖ అధికారి, ఎల్ డి ఎం లు ఫిబ్రవరి మాసంలో లోన్ మేళాలు నిర్వహించాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ రుణాలను ఫిబ్రవరి మాసంతం వరకు అందజేయాలని, లేనిచో బ్యాంకులపై చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు.వ్యవసాయ రంగానికి 3829.86 కోట్ల లక్ష్యం కాగా, 2240.25 కోట్లు అందించి 58.49 శాతం లక్ష్యం సాధించడం జరిగిందన్నారు. సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలకు రూ. 1200.55 కోట్లు లక్ష్యం కేటాయించగా, 392.97 కోట్ల రుణాలు అందజేసి 33.73 లక్ష్యం సాధించినట్లు తెలిపారు. ప్రాధాన్యత రంగాలకు 6361.52 లక్ష్యం కాగా, రూ. 2663.56 కోట్లు అందచేసి 41.87 శాంతం లక్ష్యాన్ని, అలాగే ప్రాధాన్యతర రంగాలకు 1046.50 లక్ష్యం కేటాయించగా 399.08 కోట్ల రుణాలను అందజేసి 38.13 లక్ష్యం సాధించడం జరిగిందన్నారు. ఖరీఫ్ సీజన్ పంట రుణాలకు రూ. 1550.00 కోట్ల లక్ష్యం కాగా, 1224.96 కోట్ల రుణాలు అందజేసి 79 శాంతం లక్ష్యం సాధించినట్లు బ్యాంకర్లు తెలిపారు. పంట రుణాలు 90 శాతంకు తగ్గకుండా లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ బ్యాంకర్లకు ఆదేశించారు.ఈ సందర్భంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ. 6736.82 కోట్లతో రూపొందించిన ప్రొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో ఎల్ డి ఎం రాంబాబు, ఆర్.బి.ఐ/ ఎల్ డి ఓ యస్. గోమతి, నాబార్డ్/ డిడిఎం పీయూష్, డి ఆర్ డి ఓ కృష్ణన్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి వినయ్ కుమార్, ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తాం

- అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**తాండూరు జనవరి 31 జనవాహిని న్యూస్ :-** వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నాడు తాండూరు మండలం ఓగిపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని స్థానిక సర్పంచ్ పద్మమ్మతో కలిసి ప్రారంభించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన అందరికీ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందించితిమే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలలో ఆరు గ్యారెంటీ పథకాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం నిధులు కేటాయించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనిత గౌడ్,, గ్రామ సర్పంచ్ పద్మమ్మ, విష్ణువర్ధన్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కి ఘన సన్మానం చేసిన వేణు గౌడ్



**జనవాహిని న్యూస్ ప్రతినిధి జనవరి 31** మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల గ్రామపంచాయతీ సర్పంచ్ పర్వతమ్మ రాజేశ్వర్ పదవి కాలం ముగియడంతో గ్రామ యువకులు వార్డు మెంబర్లు పార్టీ కార్యకర్తలు సర్పంచుకు మరియు గ్రామ సెక్రెటరీకి పూలమాలలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ యువకుడు రాధిక వేణు గౌడ్ మాజీ ఎంపిటిసి మాట్లాడుతూ సర్పంచులు గ్రామ అభివృద్ధిలో ఎంతో కష్టపడి ప్రజల శ్రేయస్సు కోరే నాయకులు గ్రామంలో కరెంటు మురికి కాలువలు రోడ్లు కొత్త గ్రామపంచాయతీలు గ్రామానికి స్మశానవాటికలు చెత్త ట్రాక్టర్లు మరియు గ్రామంలోని ఉండే ప్రతి ఒక్క వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో ప్రకృతి వనాలు ఇలాంటి కార్యక్రమాలు చేసి ప్రజల గుండెల్లో నిలిచిపోయా రు ముఖ్యంగా మా మమ్మదాబాద్ సర్పంచ్ కరోనా టైం లో కూడా ప్రజలకు ప్రజల ఆరోగ్యం గురించి ఎంతో శ్రద్ధ తీసుకొని ప్రతి ఒక్కరికి వ్యాక్సిన్ వేయించి కరోనా అరికట్టడంలో వారి బాధ్యతగా తీసుకొని వారి ప్రాణాలను లెక్కచేయకుండా మా గ్రామ ప్రజలు బాగుండాలనే ఉద్దేశంతో అహర్నిశలు కష్టపడిన మన సర్పంచి గారికి ధన్యవాదాలు అంటూ గ్రామ సెక్రెటరీ కూడా ఇందులో ఎంతో కృషి చేశారని వారికి కూడా పూలమాల శాలువాతో సత్కరించడం జరిగింది.

## మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించిన జీ. ఎం ఏ.పి.ఏ

**పెద్దపల్లి:,రామగిరి: (జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)**



ఫిబ్రవరి ఐదవ తేదీ నుండి వివిధ గనులలో, విభాగాల్లో నిర్వహించనున్న మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో బుధవారం ఏ.పి.ఏ జీ. ఎం శ్రీ. కె. వెంకటేశ్వర్లు జీ.ఎం కార్యాలయం నందు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించటం తో పాటు నాణ్యత ప్రమాణాలు పాటించడం, సంక్షేమం, సంస్థ అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా ఏ విధంగా పనిచేయాలన్న విషయాలపై వివిధ గనుల లో, విభాగాల్లో ఉద్యోగులకు అవగాహన కల్పించే విధంగా మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలను నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఇందులో భాగంగా గురువారం సాయంత్రం నాలుగు గంటలకు జీఎం కార్యాలయం నందు ఆర్ జి ఏపీఏ ఏరియా యూనియన్ ప్రతినిధులు, ఉత్తమ ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ సీతారామం, ఎస్ ఓ టు జి ఎం డి. బైద్య, ఫైనాన్స్ ఏజీఎం పి. శ్రీనివాసులు, ప్రాజెక్ట్ అధికారి కే. నాగేశ్వరరావు, సివిల్ డీ.జీఎం పద్మరాజు, పర్సనల్ మేనేజర్ ఎం. రవీందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.


# జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలు

- జిల్లా ఎస్పీ సింధు శర్మ



**కామారెడ్డి జనవరి 31 జనవాహిణి** కామారెడ్డి జిల్లాలో ఈనెల 1వ తేదీ నుండి ఏడవ తేదీ వరకు 30 పోలీస్ యాక్ట్ 1861 అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పి సిందూ శర్మ బుధవారం ఒక పార్టీలో తెలిపారు పోలీస్ శాఖ అనుమతులు లేకుండా ఏలాంటి సభలు ,సమావేశాలు, ధర్నాలు నిర్వహించరాదని పేర్కొన్నారు నిబంధనలకు అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని పోలీస్ శాఖ సహకరించాలని కోరారు

# సర్పంచ్ లకు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురు



**కామారెడ్డి జనవరి 31 జనవాహిణి** తెలంగాణలో సర్పంచ్ ల పదవీకాలం నేటితో ముగియనుండగా వాళ్ల స్థానంలో స్పెషల్ ఆఫీసర్లను నియమిస్తూ సర్కారు ఏర్పాట్లు చేసింది ఈ నేపథ్యంలో సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోతే తమ పదవి కాలాన్ని పొడిగించేలా ఆదేశాలు ఇవ్వాలని సర్పంచ్లు హైకోర్టును ఆశ్రయించారు స్పెషల్ ఆఫీసర్ నియామకం పై స్టే ఇవ్వాలని కోరారు స్టే ఇచ్చేందుకు నిరాకరించిన హైకోర్టు తదుపరి విచారణను నాలుగు వారాలు వాయిదా వేసింది

# సదాశివ నగర్ సిఐగా బి సంతోష్ కుమార్ బాధ్యతల స్వీకరణ




**కామారెడ్డి జనవరి 31 జనవాహిణి** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బి సంతోష్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు ఇదివరకు పనిచేసిన రామన్ బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో కామారెడ్డి స్పెషల్ బ్రాంచ్ లో పనిచేస్తున్న బి సంతోష్ కుమార్ ఇక్కడికి బదిలీపై వచ్చారు అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు

# జీవితంలో జీవన నైపుణ్యాల పాత్ర కీలకం

## - ప్రొఫెసర్ డాక్టర్ అంజయ్య

**కామారెడ్డి జనవరి 31 జనవాహిణి** కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలంలోని అహ్మద్ బి.ఎడ్ కళాశాలలో ప్రథమ సంవత్సర చాత్రోపాధ్యాయులకు సెల్ఫ్ డెవలప్మెంట్ ప్రాజెక్టులో భాగంగా జీవన నైపుణ్యాల పైన ప్రొఫెసర్ డాక్టర్ అంజయ్య శిక్షణ ఇవ్వడం జరిగింది. ఛాత్రోపాధ్యాయులకు శిక్షణ ఇస్తూ జీవననైపుణ్యాల యొక్క ప్రాధాన్యాతను వివరిస్తూ సుఖవంతమైన, ఆదర్శవంతమైన మరియు శాంతియుతమైన జీవనానికి జీవన నైపుణ్యాల పాత్ర కీలకమని తెలియజేయడం జరిగింది ఇందులో కళాశాల ప్రిన్సిపల్, బోధన సిబ్బందిమరియు చాత్రోపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.



# ప్రత్యేక అధికారులకు పంచాయతీ పగ్గాలు...

- ముగిసిన సర్పంచ్ ల శకం
- అధికారులు ప్రత్యేక ప్రభుత్వ ఆదేశాలను సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 31 (జనవాహిని న్యూస్)**:గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎంపీడీవోలు, ఎంపీఓల సహకారంతో ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సూచించారు.బుధవారం కలెక్టర్ కార్యాలయం నుండి గూగుల్ మీట్ ద్వారా కొత్తగా స్పెషల్ ఆఫీసర్లుగా ఎంపికైన అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి వారికి దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ ఆఫీసర్లుగా నియామక ఉత్తర్వులు రేపటి వరకు అందించడం జరుగుతుందని, ఉత్తర్వులు అందిన వెంటనే గ్రామపంచాయతీకి సంబంధించిన రికార్డులు, లాగిన్లతో సహా పూర్తి చార్జిని తీసుకోవాలని సూచించారు. స్పెషల్ ఆఫీసర్లు గ్రామపంచాయతీలలో ఇంతకుముందు పాలకవర్గం నిర్వహించిన పనులన్నీ సక్రమంగా నిర్వహించాలన్నారు. తీసుకొనే ప్రతి నిర్ణయం ప్రజలకు ఉపయోగపడే విధంగా పూర్తి బాధ్యతతో పనిచేయాలని, ప్రభుత్వ ఆస్తులు నిధులు దుర్వినియోగం చేయకుండా పనులను చేపట్టాలన్నారు. అదేవిధంగా గ్రామాలలో ప్రతిరోజు నిర్వహించే పారిశుద్ధ్య పనులు, త్రాగునీరు, విద్యుత్ సరఫరా తదితర పనులను ఆటంకం లేకుండా చేపట్టాలన్నారు. స్పెషల్ ఆఫీసర్లు నిర్వహించాల్సిన పనులు 25 శాతం ఉంటే, క్రింది స్థాయి సిబ్బందితో 75 శాతం పనులు చేయించాలన్నారు. ఎంపీడీవోలు, ఎంపిఓల సహకారంతో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా విధులను సక్రమంగా నిర్వహించాలని కొత్తగా ఎంపికైన స్పెషల్ ఆఫీసర్లకుకలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ కుమార్తో పాటు కొత్తగా ఎంపికైన స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# మహిళలు మానవ వనరులను సద్వినియోగం చేసుకోవాలి





- ఆర్థిక అభివృద్ధికి నాంది పలకాలి
- జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 31 (జన వాహిని న్యూస్)**: మానవ వనరులను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆకాంక్షించారు. జిల్లాలో మహిళా సంఘాల ఆర్థిక పురోగతి, సంఘాల పనితీరు, రుణాల సద్వినియోగంపై వికారాబాద్ బ్లాక్ గ్రౌండ్ సమీపంలోని స్త్రీ శక్తి భవన్ లో జిల్లా మహిళా సమాఖ్య సభ్యులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ... స్వయం సహాయక సంఘాల మహిళలు వారి ఆర్థిక ఎదుగుదలతో పాటు సామాజిక సమస్యలపై కూడా దృష్టి సారించాలన్నారు. గ్రామాల్లో మహిలలు, వితంతువుల సమస్యలు, బాల్య వివాహాలను అరికట్టేందుకు, ఆడ మగ తేడా లేకుండా వివిధ సమస్యలపై స్పందించి పనిచేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో అతివేగంగా అభివృద్ధి దశలో పయనించే క్రమంలో వైద్య కళాశాలతో పాటు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ , నైపుణ్యాభివృద్ధి (స్కిల్ డెవలప్మెంట్ ) యూనివర్సిటీ జిల్లాలో ఏర్పాటు చేయబోతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతలో భాగంగా మహిళలు వివిధ రంగాల్లో శిక్షణలు పొందే దిశగా విద్యార్హతల జాబితాలను రూపొందించాలని డిఆర్డిఓ కు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ కృష్ణన్, అదనపు డి ఆర్ డి ఓ నర్సింలు, డిపిఎం లు రామ్నాథ్ నర్సింలు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు అలివేలు, కార్యదర్శి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చదువు మనిషికి ఆయుధం లాంటిది

- సక్రమంగా వినియోగించుకోవాలి
- జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి







**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 31 (జనవాహిని న్యూస్)**:చదువు అనే ఆయుధాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి విద్యార్థులకు హితవు పలికారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి వసతి గృహ విద్యార్థిని, విద్యార్థులకు బుధవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో ప్రేరణ మరియు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులకు వివిధ పాఠ్యాంశాలపై తర్ఫీదు , మనోధైర్యాన్ని, వ్యక్తిగత నైపుణ్యాన్ని పెంచేందుకు నిష్ణాతులైన ఉపాధ్యాయులు, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్లచే తరగతులను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న క్రమంలో భయం, ఉత్సాహం ఉంటుందని తమ లక్ష్యాన్ని సాధించే దిశగా చదువుపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఏవైనప్పటికీ చదువుకోవాలి అనే కోరిక గట్టిగా ఉంటే ఏదైనా సాధ్యమేనని కలెక్టర్ అన్నారు. విద్యార్థుల్లో లక్ష్యం గొప్పదిగా ఉండాలని, చదువుల్లో డిగ్రీలు ముఖ్యం కాదని నైపుణ్యంతో కూడిన విద్య అని కలెక్టర్ తెలిపారు. చదువు విద్యార్థులు దొడ్డిదారిలో పరీక్షలు రాసి ఉత్తీర్ణులైతే భవిష్యత్తులో ఎంతో ఇబ్బంది పడాల్సి వస్తుందని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాల్లో చదువుకున్న విద్యార్థులందరూ పేదరికం నుండి వచ్చిన వారు కాబట్టి చదువుతో మీ భవిష్యత్తును మార్చుకొని మీ వంశ వృక్షంలో ఒక మలుపు దిశగా అడుగులు వేస్తూ ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి విద్యను అభ్యసించేందుకు వచ్చే విద్యార్థులకు ప్రభుత్వ ఎన్నో సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, పరీక్షల సమయంలో ప్రత్యేక తరగతులు నిర్వహించి స్టడీ మెటీరియల్ ను అందించడం జరుగుతుందని తెలిపారు. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్లు సలహాలు సూచనలను తీసుకొని పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ఉత్తీర్ణులు కావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ అమిత్ నారాయణ, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి మల్లేశం, ఎస్సీ, బీసీ, సంక్షేమ అధికారులు ఉమాపతి, వీరానందం, భీమ్ రాజ్ లతో పాటు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్లు కె.రామచంద్రుడు, కె .మాధవి, మహేందర్, శ్రీధర్, పీ.వీ రెడ్డి, వివిధ వసతి గృహాల వార్డెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు మంచి సేవలు అందించండి

## - చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించాలి

## - జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 31 (జనవాహిని న్యూస్):** రైతులకు మంచి సేవలు అందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి కోటక్ మహేంద్ర బ్యాంక్ అధికారులకు సూచించారు.బుధవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలో కొటక్ మహేంద్ర బ్యాంక్ నూతన బ్రాంచ్ ను జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులతో మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లా వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, ఇక్కడి రైతులను ప్రోత్సహించే విధంగా బ్యాంకర్ల సేవలు ఉండాలన్నారు. అదేవిధంగా జిల్లాలో చిన్న చిన్న పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే ఔత్సాహికులను ప్రోత్సహించే విధంగా తమ బ్యాంకు పని చేయాలని కలెక్టర్ తెలిపారు. కోటక్ మహేంద్ర బ్యాంక్ ప్రారంభోత్సవంలో లీడ్ బ్యాంకు మేనేజర్ రాంబాబు, ఎస్సీ కార్పొరేషన్ ఇడి బాబు మోజెస్ , రీజినల్ బిజినెస్ హెడ్ నటరాజ్ డోకే, క్లస్టర్ ఏరియా మేనేజర్ అనిల్ పరిమి, జనరల్ మేనేజర్ రాఘవేంద్ర గౌడ్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# స్టాఫ్ నర్స్ లకు నియామక పత్రాలు



**జనవహిని న్యూస్ (ప్రతినిధి) జనవరి 31**

ఎల్ బి స్టేడియం హైదరాబాద్ లో సెలెక్టెడ్ స్టాఫ్ నర్సు నియమాక పత్రం తీసుకున్నా మహమ్మదాబాద్ మండలంలో నీ వి .జ్యోతి ఎస్ .సక్రి బాయ్ మరియు వి .శాంతి బి. కృష్ణవేణి ఎన్ .శ్రీలత మరియు ఉమ్మడి మండలలో మొత్తం స్టాప్ నర్సులు ఏకంగా 19 మంది (మహమ్మదాబాద్ 11 మంది) ఎంపికయ్యారు ఎంపికైన అభ్యర్థులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారికి నియామక పత్రాలను అందజేశారు అభ్యర్థుల వెంబడి ఉమ్మడి గండీడ్ మండల మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా తో పాటు ఎంపికైన అభ్యర్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు వారి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# నేడే జిల్లా కేంద్రానికి ప్రభుత్వ సలహాదారులు రాక



**కామారెడ్డి జనవరి 31 జనవాహిని**

కామారెడ్డి జిల్లా కేంద్రానికి గురువారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ వస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలా శ్రీనివాసరావు తెలిపారు జిల్లా కేంద్రంలోని ఇస్లాంపూర్ ప్రాంతంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించనునట్లు తెలిపారు ప్రభుత్వ సలహాదారులుగా నియమితులైన తర్వాత మొదటిసారిగా షబ్బీర్ అలీ జిల్లా కేంద్రానికి వస్తున్నట్లు ఆయన తెలిపారు

# అప్రెంటిస్ పునరుద్ధరణను ఉపసంహరించుకోవాలి

**నంద్యాల ప్రతినిధి. జనవరి 31. జనవాహిణి న్యూస్.**




ఎస్టీయూ నంద్యాల జిల్లా కార్యాలయంలో బుధవారం రోజున నిర్వహించిన ఉపాధ్యాయుల సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వము అప్రెంటిస్ వ్యవస్థను మళ్లీ పునరుద్ధరించడం ఉపాధ్యాయ వ్యవస్థను వేధింపులకు గురి చేయడమేనని తక్షణమే ఈ ప్రకటనను ఉపసంహరించుకోవాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టియూ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలాలి, మండల ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి, మండల బాధ్యులు సోమయ్య, సీనియర్ నాయకులు మనోహర్ రెడ్డి, మధుసూదన్ ప్రభాకర్, నాగేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ వైద్య రత్న అవార్డుకు ఎంపికైన ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ . శరణ్య యాదవ్





**పెద్దపల్లి:రామగిరిబీ(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)** వైద్యరత్న నేషనల్ అవార్డు- 2024 సంవత్సరముకు గాను రామగిరి మండలం,కల్వచర్ల గ్రామానికి చెందిన ప్రకృతి వైద్య,యోగ నిపుణురాలు డాక్టర్ శరణ్య యాదవ్ ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటీ వారు ప్రకటించడం జరిగింది. అవార్డ్ సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్ మరియు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ గారు ఎన్నిక పత్రాన్ని హైదరాబాదులోని జాతీయ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ వైద్య వృత్తిలో ఉంటూ సేవారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్నందుకు ఈ అవార్డ్ కు ఎంపిక చేయడం జరిగిందని అలాగే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సాహిత్యాన్ని ముందు తీసుకోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతిఏటా ఉద్యమకారులు, సంఘ సేవకులు ,రచయితలకు, కవులకు మరియు స్వచ్ఛంద సంస్థలకు అవార్డు అందజేస్తున్నట్లు తెలిపారు. ఇట్టి అవార్డును ఫిబ్రవరి 11వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ లోని తిరుపతిలో నిర్వహించే బహుజన రైటర్స్ 7వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ కార్యక్రమంలో డాక్టర్. శరణ్య యాదవ్ కు నేషనల్ జాతీయ వైద్యరత్న అవార్డును అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఇట్టి కార్యక్రమానికి సౌత్ ఇండియాలోని అన్ని రాష్ట్రాల నుండి దాదాపు 600 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ కి హాజరవుతారని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎం ఎం గౌతమ్ రాష్ట్ర అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ బాదే వెంకటేశం పాల్గొన్నారు.

# చేతనైతే సేవాకార్యక్రమాలను చేయండి....చేసే వారిని విమర్శించకండి...ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి.





**నంద్యాల ప్రతినిధి. జనవరి 31. జనవాహిణి న్యూస్.** శిల్పా సేవాసమితి ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాల నుండి నిరంతరాయంగా ప్రజలకు సేవాకార్యక్రమాలను చేపడుతున్నామని, చేతనైతే సేవాకార్యక్రమాలను చేయాలేగాని చేసే వారిని వమర్శించడం ఎంత వరకు సబబో చెప్పాలన్నారు. శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ద్వారా 185 మంది పేదింటి అక్కాచెల్లెమ్మలకు 25 లక్షల 65వేల రూపాయాల రుణాలను ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, బ్యాంక్ చైర్మన్ నాగినిరవిసింగారెడ్డి చేతులమీదుగా అందజేయడం జరిగింది. అలాగే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నందు శిక్షణ పొందిన మహిళలకు ప్రశంసాపత్రాలను వారు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన తండ్రి మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి చిన్న స్థాయి నుండి కష్టాల నుండి వచ్చిన వారని, అటువంటి వారికి పేదల కష్టాలు తెలుసని అన్నారు. అందువల్లనే తన వంతుగా శిల్పాసేవాసమితిని స్థాపించి 25 సంవత్సరాలుగా నిరంతరాయంగా సేవాకార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. తమ సేవాకార్యక్రమాలను విమర్శించే కోటీశ్వరులు, నవాబులు, ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్నవారు పేదల కోసం చిల్లిగవ్వకూడా వెచ్చించరని, ఎటువంటి లాభాపేక్షలేకుండా తాము సేవకార్యక్రమాలు చేస్తుంటే విమర్శించడం ఎంతవరకు సబబో వారే చెప్పాలన్నారు. కరోనా కాలంలో ప్రజలు కష్టాలు పడుతుంటే ప్రజల మధ్య ఉంటూ వారికి సేవలను అందిస్తూ భరోసాగా ఉన్నామన్నారు. తమను విమర్శించే వీరంతా కరోనా కాలంలో ఎక్కడ దాక్కున్నారో చెప్పాలన్నారు. కష్టాల్లో ఉన్నప్పుడు సాయం చేసిన వారిని ఎన్నడు మరచిపోరాదని, కష్టాలలో ఉన్నప్పుడు కాకుండా బాగా ఉన్నప్పుడు వచ్చి పలుకరించే వారిని జీవితంలో నమ్మవద్దన్నారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసినా మా సేవాకార్యక్రమాలు ఆగవని అవి కొనసాగుతుంటాయన్నారు. రానున్న ఎన్నికల్లో తనకు ఓట్లు వేసి గెలిపించాలని, ఆశీర్వదించాలని కోరారు. భవిషత్తులో మరింత సేవాకార్యక్రమాలను చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ హరిలీల సిబ్బంది పాల్గొన్నారు.

# బండిఆత్మకూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వారి ఆధ్వర్యంలో ఎన్.ఆర్ కుంటసెక్షన్, సౌత్ బీటులోని నారాయణాపురం గ్రామము నందు అవగాహన కార్యక్రమం.



## - జెడ్.నాసిర ఝూ, బండిఆత్మకూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్.



**బండిఆత్మకూర్. జనవరి 31. జనవాహిణి న్యూస్.** నంద్యాల డిస్టిక్ ఫారెస్ట్ ఆఫనర్ అనురాగ్ మీనా ఐఎఫ్ఎస్ ఆదేశాల మేరకు బండిఆత్మకూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వారి ఆధ్వర్యంలో ఎన్.ఆర్.కుంటసెక్షన్, సౌత్ బీటులోని నారాయణాపురం గ్రామము నందు అవగాహన కార్యక్రమం నిర్వహించవేమైనిది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ విష్ణు, ఎంపీటీసీ వెంకటమ్మ, అధ్యక్షతన గ్రామ ప్రజలందరూ సమావేశం కావడం జరిగింది. రాబోయే వేసవికాలం నందు అడవిలో నిప్పు పడకుండా ముందు జాగ్రత్త చర్యలకై, అప్రమత్తతను కలిగి ఉందటం కొరకు ప్రజలను ఉద్దేశించి జెడ్.నాసిర్ఝూ, ఎఫ్ఆర్ఓ ప్రసంగించడం జరిగింది. అడవిని సంరక్షించడంలో అటవీశాఖతో పాటు సమీప గ్రామ ప్రజలందరూ బాధ్యత వహించాలని అడవికి నిప్పు పెట్టకుండా, చెట్లను నరకకుండా అడవిలో ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను పారవేయకుండా తగు చర్యలు తసుకోవాలని అటవీ, వన్యప్రాణుల సంరక్షణకై తీవ్రకృషి కృషి చేయాలని తెలిపారు. అడవికి నష్టం కలిగించడం ద్వారా జరిగే పరిణామాలను వారికి విశదకరించారు. అడ్డవికి కానీ, వన్య ప్రాణులకు గానీ ఎవరైన నష్టం కలిగించే పనులు చేస్తే అటువంటి వారిని ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకొని రిమాండకు పంపడానికి కూడా వెనుకాడబోమని తీవ్రంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో సర్పంచ్, ఎంపీటీసీ కూడా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. తదనంతరం గ్రామ ప్రజలందరితో ఆటవీ సంరక్షణ ప్రతిజ్ఞను చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి.వి.సుబ్బయ్య, ఎఫ్ఎస్ఓ, ఎస్.మదార్ సాయిబ్, ఎఫ్.బి.ఓ, యల్.ప్రసన్న, ఎఫ్.బి.ఓ, వి.హైమావతి, ఎఫ్ఆర్ఓ బి.వి.రమణ, ఎఫ్.బి.ఓ, ప్రొటెక్షన్ వాచర్లు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మనసున్న మహారాజు మణుగూరు తాసిల్దార్

## - ఆధార్ అప్డేట్ కోసం ఆదివాసీలకు అన్నం పెట్టి ఆఫీస్ లో ఆశ్రయం ఇచ్చారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాజనవహిణి ప్రతినిధి



మణుగూరు ఆధార్ అప్డేట్ కోసం ఆధార్ సెంటర్ కు అశ్వాపురం మండలం మనుబోతులగూడెం గ్రామం నుండి వచ్చినటువంటి ఆదివాసీలు చంటిపిల్లలతో అర్ధరాత్రి ఆధార్ సెంటర్ వద్ద ఆరుబయట పడుకోని ఉన్నారని. పత్రిక ప్రతినిధి తహసిల్దార్ కు పరిస్థితిని వివరించగా తక్షణమే స్పందించిన మణుగూరు తహసిల్దార్ రాఘవరెడ్డి. మణుగూరు తాహసిల్దార్ కార్యాలయంలో ఆశ్రమం కల్పించి వారికి బోజనాలు ఏర్పాటు



చేయించడం జరిగింది. తహశీల్దార్ ని పలువురు ప్రశంసించారు, ఆదివాసీలు కృతజ్ఞతలు తెలియజేశారు. పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా ఏడు మండలాలు ఉన్నాయి. ఈ ఏడు మండల ప్రజానీకం మణుగూరు లోని ఎమ్మార్వో ఆఫీస్ పక్కన ఉన్నటువంటి ఆధార్ సెంటర్ లోనే అప్డేట్ వీలవుతున్నది. కనీసం మండలానికి ఒక ఆధార్ సెంటర్ లోనైనా ఆధార్ అప్డేట్ కు అనుమతి కల్పించినట్లయితే ఇలాంటి వారి ఇబ్బందులు తప్పుతాయని మేధావులు అంటున్నారు. యంత్రాంగా నిద్రవస్థ నుంచి మేల్కొని మా లాంటి వారి అవస్థలు తీర్చాలని స్థానికేతరులు కోరుతున్నారు.

# పురపాలక సమావేశంలో ఎమ్మెల్యేకు ఘన సన్మానం

**-మనోహర్ రెడ్డి రాకతో సాపిగా మున్సిపల్ సమావేశం**

**- ఊపిరి పీల్చుకున్న కౌన్సిలర్లు**

**-ప్రజల ఎజెండా కావాలి**

**- తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**

తాండూర్ జనవరి 31 జనవాహిని ప్రతినిధి :- వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ సాధారణ సమావేశంలో తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి ఘన సన్మానం లభించింది. బుధవారం జరిగిన మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న ,వైస్ చైర్ పర్సన్ పట్లోళ్ళ దీప , కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ శాఖ అధికారులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ సభ్యులందరూ కూడ ఈ గడిచిన నాలుగు సంవత్సరాల పాటు ఏం జరిగింది అనేది పక్కన పెట్టి ఇంకా మిగిలిన ఈ ఒక్క సంవత్సర కాలం అభివృద్ధి చేద్దాం అనేవిదంగా అలోచించి మనందరం కలసి తాండూర్ పట్టణాన్ని అభివృద్ధి చేద్దామనే దాని పై దృష్టి పెట్టాలని సూచించారు .ప్రజలకు మంచి చేయడమే మన ముందున్న ఎజెండగా నిర్ణయించుకుని ఈ సంవత్సర కాలంలో వార్డుల వారీగా అభివృద్ధి చేయడమే ముందు లక్ష్యంగా పనుచేద్దామని కోరారు. ప్రభుత్వనికి మంచి పేరుతో పాటు మనకు మంచి పేరు వస్తుందనేదే నా





అభిప్రాయం అన్నారు .కౌన్సిల్ లో ప్రతిపక్షం స్వపక్షం అనేది రెండు ఉండాలి కాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కు అన్నారు .

# ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన డా" మల్లు రవి కి ఘన స్వాగతం

**- స్వాగతం పలికిన కడ్తాల్ కాంగ్రెస్ పార్టీ**



కడ్తాల్, జనవరి 31 _జనవహిణి ప్రతినిధి ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ప్రతినిధి నియమితులైన సందర్భంగా డా" మల్లు రవి నీ స్థానిక ఎంపిటిసి, డిసిసి అదికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కడ్తాల్ మండల కేంద్రంలో ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ప్రతినిధి నియమితులైన మాజీ పార్లమెంటు సభ్యులు డా" మల్లు రవి మరియు నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ కు కడ్తాల్ మండల కేంద్రంలో స్థానిక ఎంపిటిసి డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో అంబేద్కర్ కి పూలమాలలు వేస్తూ సన్మానాలతో ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధిగా ఎన్నికైన నాకు సత్కరించి స్వాగతం పలికిన ప్రతి ఒక్కరికి



ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని గత అసెంబ్లీ ఎన్నికలలో అధికారంలోకి తీసుకువచ్చిన ప్రతి ఒక్క కార్యకర్తకు వందనాలు అని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో పని చేసినట్టుగానే రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కూడా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజా పాలన ప్రభుత్వం సాగుతుందని ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం చేస్తుందన్నారు. మీరు కోరుకుంటే మీ ఆశీస్సులతో రాబోయే పార్లమెంటు ఎన్నికలలో నాగర్ కర్నూల్ ఎంపీగా పోటీ చేస్తానని అన్నారు. ఈ యొక్క పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక సీట్లు గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని ఆకాంక్షించారు. కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ తప్పకుండా అధికారంలోకి వస్తుందని అన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉన్న రెండు పార్లమెంటు నియోజకవర్గాలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పార్టీ నాయకులను, కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి బీఖ్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ, ఎంపీపీ కమ్లి మోత్య నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రవికాంత్ గౌడ్, ఎంపీటీసీ సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, కోఆప్షన్ సభ్యులు జాంగిర్ బాబా, సర్పంచులు శంకర్, రాము, పాండు నాయక్ మరియు నాయకులు భాస్కర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, హన్మ నాయక్, లక్ష్మయ్య, రాంచందర్ నాయక్, సత్యం, జాంగిర్ అలీ, యాదయ్య, మల్లయ్య, రామకృష్ణ, శ్రీను, శ్రీకాంత్ రెడ్డి, చెందోజీ, ఆజ్జార్ అలి, కృష్ణ , అశోక్, శేఖర్ గౌడ్, నరేందర్, జగన్, క్యామ రాజేష్, ఇమ్రాన్ బాబా, రాజేందర్, ఎర్రోళ్ల శ్రీకాంత్, బోసు రవి, రమేష్ నాయక్, చంద్రశేఖర్, నరేష్, మహేందర్, శ్రీశైలం, జంగయ్య, లక్ష్మణ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన నంద్యాల గవర్నమెట్ హాస్పిటల్ నందు నర్సింగ్ సూపర్డెంట్ గ్రేడ్ 2 కేడర్ లో పనిచేస్తున్న యం.మంజుల కి ఘనంగా సన్మానం.




-మహికిషోర్ ఫౌండేషన్ చైర్మన్ సోమవరపు మహేశ్వరమ్మ.

స్థానిక నంద్యాల గవర్నమెట్ హాస్పిటల్ నందు నర్సింగ్ సూపర్దెంట్ గ్రేడ్ 2 కేడర్ లో పని చేస్తున్న యం.మంజుల గారు పదవి విరమణ సందర్భంగా మహికిషోర్ ఫౌండేషన్ చైర్మన్ సోమవరపు మహేశ్వరమ్మ ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమే సేవలు అమూల్య మైనవి అని, చిన్న వయస్సు నుండి, ఉద్యోగం రీత్యా చిరున్నవే ఆభరణముగా, ప్రభుత్వం ద్వారా ఉత్తమ అవార్డ్ అందుకున్న మహిళగా మరియు ఆమెను చూసి చాలా నేర్చుకోవచ్చు అన్న గొప్ప వ్యక్తిగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ సూపర్డింట్, డాక్టర్లు, హెడ్ నర్సులు, నర్సులు, మహి కిషోర్ ఫౌండేషన్ చైర్మన్ మహేశ్వరి, ట్రస్టీ వైష్ణవ్, వైభవ్, మధు బాబు తదితరులు పాల్గొన్నారు. మంజుల వారి కుటుంబ సభ్యులు అందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# ముస్లిం సోదరుడి పార్ధివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే పాయం





భద్రాద్రి కొత్తగూడెం జిల్లాజనవహిణి ప్రతినిధి

మణుగూరు మండలం పరిధిలోని సుందరయ్య నగర్ కు చెందిన ఎస్కె యాకుబ్ సబ్, మరణించిన విషయం తెలుసుకొని బుధవారం వారి నివాసానికి వెళ్లి పార్ధివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలోప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రో : కోదండరాం గారి మ్మెల్సీ ప్రమాణ స్వీకారాన్ని అడ్డుకోవడం ప్రజాస్వామ్యంలో చీకటి రోజుగా మేము భావిస్తున్నాం



**నేలవేణి రమేష్**

కరీంనగర్ బ్యూరో ( భానుబాబు ) తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రో : కోదండరాం గారి మ్మెల్సీ ప్రమాణ స్వీకారాన్ని అడ్డుకోవడం.ఎందుకంటే అనేక ఉద్యమాలు చేసిన కోదండరాం గారు ఈరోజు న్యాయబద్ధంగా చట్టబద్ధంగా గవర్నర్ కోటాలో రాష్ట్ర ప్రభుత్వం మరియు గవర్నర్ గారు ఆమోదం తెలిపిన తర్వాత కూడా హైకోర్టును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసిన కెసిఆర్ కేటీఆర్ ను ప్రజలు క్షమించరు రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కెసిఆర్ కుటుంబాన్ని రాజకీయ సమాధి చేయాలని యావత్ తెలంగాణ సమాజం చూస్తుంది గతంలో ఎమ్మెల్సీగా పోటీ చేసినప్పుడు విచ్చలవిడిగా వందల వేల కోట్లు ఖర్చుపెట్టి ఓడించారు ఇప్పుడు కాంగ్రెస్ గౌరవించి ఎమ్మెల్సీ అవకాశమిస్తే ఈ రకంగా అడ్డుకొని కుట్రలు చేస్తున్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి మోరే గణేష్ తదితరులు పాల్గొన్నారు